www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 23 నవంబర్ 2022

5

కాకినాడ

పాఠశాలల క్రీడా పోటీలకు ఎంపికలు

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లా విద్యాశాఖాధికారి దాట్ల సుభద్ర పర్యవేక్షణలో పాఠశాల క్రీడా పోటీలకు ఎంపికలు జిల్లా క్రీడా మైదానంలో జరిగాయి. కోకో-570, హాకీ-270, అథ్లెటిక్స్-320, వెయిట్ లిఫ్టింగ్-70, జూడో-110, టెన్నికాయిట్-225 మొత్తం 1565మంది బాలబాలికలు ఎంపికలకు హాజరయ్యారు. వీరిలో టెన్నికాయిట్-20, హాకీ-72, వెయిట్ లిఫ్టింగ్-15, జూడో-30, కోకో-48, అథ్లెటిక్స్-20 మొత్తం 205 మంది జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. అండర్-14అథ్లెటిక్స్ లో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన క్రీడాకారులకు కొప్పూరి మునిరెడ్డి, డా.దప్పిని వెంకటేశ్వరరావు, చీఫ్ కోచ్ శ్రీనివాసకుమార్ బహుమతి ప్రదానం చేశారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా స్కూలు గేమ్స్ ప్రధాన కార్యదర్శి బివి ఎస్.వి.ప్రసాద్ తెలిపారు.

డిమాండ్ల పరిష్కారం కోరుతూ కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ధర్నాకు మద్దతు తెలుపుతూ ప్రసంగిస్తున్న ఎంఎల్సి ఐవి

కదంతొక్కిన ఉపాధ్యాయులు

-ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి - ఆందోళనకు ఎంఎల్‌సి ఐవి మద్దతు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఉద్యోగ,ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఫ్) రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడలో వందలాది మంది ఉపాధ్యాయులు కదం తొక్కారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. స్థానిక ధర్నా చౌక్ వద్ద జరిగిన ఈ నిరసన కార్యక్రమానికి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించ వలసిన పిఎఫ్, ఏపిజిఎస్ఐ, డిఏ అరియర్లు, సరెండర్ లీవులు, మెడికల్ రీయింబర్స్మెంట్, రిటైర్డ్ ఉపాధ్యాయుల జిఐఎస్, ఎరండ్ లీవ్ ఎన్క్యాష్మెంట్ తదితర ఆర్థిక సంబంధమైన బకాయిలు సుదీర్ఘ కాలంగా పేరుకుపోయాయన్నారు. పిఆర్‌సి చర్చల సందర్భంగా మార్చి 2022 నాటికి అన్ని బకాయిలను చెల్లిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలో ఎలాంటి పురోగతి లేదన్నారు. జూలై 2022 లో కొద్దిపాటి పిఎఫ్ మొత్తాలు మాత్రం చెల్లించారని గుర్తు చేశారు. గత ఎనిమిది నెలలుగా పిఎఫ్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం తక్షణం స్పందించి ఉద్యోగుల ఆర్థిక బకాయిలను చెల్లించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేసే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన చెల్లించాల్సిన వేతనాలను సకాలంలో చెల్లించడం లేదన్నారు. పెళ్లిళ్ల, ఆస్పత్రుల ఖర్చుల, వంట అత్యవసర సందర్భాలకు పిఎఫ్, ఏపీ జిఎఫ్ లోన్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు నిరాశ తప్పడం లేదన్నారు. సిపిఎస్ ఉద్యోగులకు చెల్లించవలసిన డిఏ అరియర్లకు ఇన్‌కం టాక్స్ చెల్లించినప్పటికి ఇప్పటి వరకు వారికి ఖాతాల్లో జమ కాలేదు. సరెండర్ లీవులు, ఇతర ఆర్థిక పరమైన బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియని అయోమయ పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర వర్మ, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాల ప్రధాన కార్యదర్శులు టీ. చక్రవర్తి, జ్యోతిబసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వలన ఉద్యోగులు, ఉపాధ్యాయులు అప్పుల బారిన పడుతున్నారన్నారు. ఇదంతా ప్రభుత్వానికి తెలిసిన పట్టనట్లు వ్యవహరిస్తూ ఉండడం శోచనీయమన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రతీ నెలా ప్రజలకు వేల కోట్లు చెల్లిస్తున్న ప్రభుత్వం ఉద్యోగులు కూడా ప్రజలలో భాగమే అన్న సంగతి మరచిపోయి ప్రవర్తిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఈనెల 30 నుంచి ఉద్యమం తీవ్రతరం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. వివాహం, ఆసుపత్రుల ఖర్చుల వంటి అత్యవసర సందర్భాలకు పీఎఫ్,ఏపీజిఎల్ఐ లోన్లు,పార్ట్ ఫైనల్ కు దరఖాస్తు చేసుకున్న వారికి సకాలంలో ఆ మొత్తాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని, సిపియస్ ఉద్యోగులకు చెల్లించవలసిన డీఏ అరియర్లకు ఇన్కమ్ టాక్స్ చెల్లించినప్పటికి ఇప్పటివరకూ వారి ఖాతాలలో జమ కాలేదని, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లిచలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక బకాయిల న్నింటినీ వెంటనే చెల్లించాలని లేని పక్షంలో ఈనెల 30వ తేదీన పెద్ద ఎత్తున విజయవాడలో పోరాటం చేస్తామని తెలి పారు. కార్యక్రమంలో ఎస్టీఎఫ్ఐ జాతీయ కార్యదర్శి అరుణ కుమారి, కాకినాడ జిల్లా యూటీఎఫ్ అధ్యక్షుడు కెవివి నగేష్, ప్రధాన కార్యదర్శి టి.రవి చక్రవర్తి, కోనసీమ జిల్లా అధ్యక్షుడు పి. వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎస్.జ్యోతిబసు, తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.షరీఫ్ ప్రసంగించారు.

ధర్నాలో యూటీఎఫ్ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షుడు విల్సన్‌బాబు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు పివిఎన్ గనేశ్వరరావు, నాగమణి, ఈవి ఎస్‌ఆర్ ప్రసాదరావు, ఎం.వి.సాయి రాం, సీహెచ్.సూరిబాబు, టి.సీతా రామయ్య, ఎన్. గోవిందరాజులు పాల్గొన్నారు. ఈ శిబిరానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజా, పిఈటి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జార్జి, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ప్రసాద్ మద్దతు తెలిపారు. ధర్నా అనంతరం కలెక్టర్ కార్యాలయంలో డి.ఆర్.ఒకి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా యుటిఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు.

సమస్యలపై నిరంతర పోరాటం

- అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
- కాకినాడ జిల్లా మహాసభలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బేబీ రాణి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగించాలని, అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.బేబీ రాణి డిమాండ్ చేశారు. ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కాకినాడ జిల్లా మహాసభ ధనలక్ష్మి, ఎం.రాజేశ్వరి, బాలం లక్ష్మీల అధ్యక్షతన టీచర్స్ హోమ్‌లో మంగళవారం నిర్వహించారు. యూనియన్ జాతీయ కమిటీ సభ్యురాలు బాలం లక్ష్మి పతాకా విష్కరణ చేశారు. అనంతరం ప్రతినిధుల చర్చలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నూతన విద్యా విధానం అమలు చేస్తూ ఇచ్చిన 172 సర్క్యులర్ రద్దుచేయాలని, కనీసవేతనం రూ.26 వేలు చెల్లించాలని, అంగన్‌వాడీ కార్యకర్తలపై రాజకీయ వేధింపులు ఆపాలని, అంగన్‌వాడీల పోరాటంపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఎత్తివేయాలని, కార్మికులకు వ్యతిరేకంగా తీసుకోచ్చిన నాలుగ లేబర్ కోడ్లు రద్దుచేయాలని తదితర తీర్మానాలను చేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.చంద్రావతి కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టగా మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా బేబిరాణి, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వా శేషబాబ్జి, చెక్కల రాజ్‌కుమార్ మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చే ప్రజా, కార్మిక వ్యతిరేక చట్టలన్నింటినీ బిజెపి పాలిత రాష్ట్రాలకంటే ముందుగా జగన్ ప్రభుత్వం అమలుకు సిద్ధపడుతుందన్నారు. రాష్ట్ర కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చేందుకు, ప్రజలపై భారాలు వేసేందుకు సిద్ధపడిందన్నారు. 15ఏళ్ల నుంచి 65 షెడ్యూల్స్‌లో కనీస వేతనాలను సవరించకుండా వైసిపి ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేసిందని విమర్శించారు. 2019 నాటికి ఉన్న ఉద్యోగులెవరినీ తొలగించబోమని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే అంగన్‌వాడీ కార్యకర్తలపై జిల్లాలో రాజకీయ వేధింపులకు పాల్పడుతూ అనేకమందిని తొలగించేదుకు ప్రయత్నించిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన నూతన పిఆర్‌సి అమలు చేయాలని అంగన్‌వాడీలు కోరుతున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కాదు కాబట్టి పిఆర్‌సి వర్తించదని ప్రభుత్వం చెబుతుందన్నారు. ఇదే సమయంలో సంక్షేమ పథకాలు, నవరత్నాలు అమలు చేయాలంటే 'ప్రభుత్వ ఉద్యోగులు కాబట్టి ఇవ్వడం కుదరదు' అంటూ రెండునాల్కల ధోరణితో వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో లక్షమంది శ్రామిక మహిళలను అన్యాయం చేస్తుందన్నారు. తక్షణమే అంగన్‌వాడీ కుటుంబాల్లోవారికి వృధాప్య పెన్షన్, నవరత్నాలు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లా మహాసభలో ప్రసంగిస్తున్న బేబీ రాణి

జిల్లా అధ్యక్షురాలు పద్మ

జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.చంద్రావతి

నూతన కమిటీ ఎన్నిక : జిల్లా గౌరవ అధ్యక్షులుగా జి.బేబిరాణి, అధ్యక్ష, కార్యదర్శులుగా దడాల పద్మ, ఇరుబండి చంద్రావతి, కోశాధికారిగా జి.రమణమ్మ, ఉపాధ్యక్షులుగా రమాప్రభ, ధనలక్ష్మి, మేరీ సమాధానం, బుల్లెమ్మ, బాలం లక్ష్మి, భాందవి, ఎస్తేరు రాణి, సహాయ కార్యదర్శులుగా రాజేశ్వరి, జ్యోతి, నాగమణి, దాడి బేబీ, చామంతి, రామలక్ష్మి, ఎ.లక్ష్మి ఎన్నికయ్యారు. సభ్యులుగా నీరజ, జి.రామలక్ష్మి, తులసి, అమలావతి, రమణమ్మ, వి.శ్రీలక్ష్మి, సుబ్బలక్ష్మి, ఆర్.మహాలక్ష్మి, సునీత, కె.అచ్చురాజు, పి.సావిత్రి, పి.చక్రవేణి, వీరలక్ష్మి, శ్యామల ఎన్నికయ్యారు. మహాసభలకు పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, మధ్యాహ్న భోజన పథక కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల ఈశ్వరి, సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ, కాకినాడ నగర అధ్యక్ష, ఉపాధ్యక్షులు పలివేల వీరబాబు, మెడిశెట్టి వెంకటరమణ హాజరై మాట్లాడారు.

కాకినాడ నగరంలో వర్షంలో ప్రయాణిస్తున్న వాహనదారులు

కాకినాడ నగరంలో వర్షం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

వాతావరణంలో మార్పులు సంభవిస్తాయని పలుచోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ముందే హెచ్చరించింది. మంగళవారం ఉదయం నుంచి చలి గాలులతో, సాయంత్రం ఎడతెరిప లేకుండా కురిసిన వర్షానికి అటు ద్విచక్ర వాహనదారులు, కాకినాడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చలిగాల తీవ్రతతో ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న ప్రజలకు, ఈ వర్షాల కారణంగా చలి తీవ్రత పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

అన్నదానం ప్రారంభించిన ఎంఎల్ఎ రాజప్ప, హౌసింగ్ చైర్మన్ దొరబాబు

అన్నార్తుల పాలిట అన్నపూర్ణమ్మ ...
మహారాణి బుచ్చి సీతయ్యమ్మ

ప్రజాశక్తి - పెద్దాపురం, శంఖవరం

అన్నార్తుల ఆకలి తీర్చేందుకు 200 సంవత్సరాల క్రితమే అన్న సత్రం స్థాపించిన మహారాణి వత్సవాయి బుచ్చి సీతయ్యమ్మ ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. బుచ్చి సీతయ్యమ్మ 187వ వర్ధంతి సభ స్థానిక మహారాణి సత్రంలో సత్రం ఇఒ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస అధ్యక్షతన జరిగింది. ఈ సభలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పేదలకు వస్త్ర దానం, అన్నదానం చేశారు. వారు మాట్లాడుతూ ఎంతోమంది రాజులు,మహారాణులు కాలగర్భంలో కలిసిపోయినా ముందు చూపుతో పేదలకు సేవలందించడం కోసం ఏర్పాట్లు చేసిన మాత్రమే చిరస్థాయిగా ప్రజల మదిలో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసి మంగతాయారు, ఎంపిపి పెంకే సత్యవతి, అగ్రో డైరెక్టర్ సయ్యద్ జాని, కౌన్సిలర్లు బొబ్బిలి వీరవెంకటదుర్గ, త్సలికి సత్యభాస్కరరావు, వి.రాజా, ఆరెళ్ల వీరరాఘవ, షేక్ రఫీ, టిడిపి నాయకులు రంధి సత్యనారాయణ, తూతిక రాజు, కాకినాడ రామారావు, దేవాదాయ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు. శంఖవరం మండలం కత్తిపూడిలో ఆర్‌విబిఎస్.సత్రంలో సీతాయమ్మ వర్ధంతి సందర్భంగా 300 మందికి వస్త్రదానం, 500 మందికి అన్నదానం నిర్వహించారు. వికలాంగులకు దుప్పట్లు అందించారు. ఎంపిపి పర్వత గుర్రాజు, గ్రామ పెద్దలు అర్జుబావు, దొరబాబు, కృష్ణారావు, రాంబాబు, ఇఒ టివి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు

- ఇప్పటికిచ23,309 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- రికార్డు స్థాయిలో మూడు రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాకు ధాన్యం సొమ్ము
- కాకినాడ జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలక్కియ

ప్రజాశక్తి - కాకినాడ

రైతుల పంటకు మద్దతు ధర అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌బికెల ద్వారా చేపట్టిన ధాన్యం సేకరణ ప్రక్రియ జిల్లాలో సజావుగా సాగుతోందని, రైతులు పూర్తి సంతృప్తితో ఉన్నారని ఇప్పటికే 23,309 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు కాకినాడ జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ధాన్యాన్ని కొనుగోలుచేసిన తర్వాత కేవలం మూడు రోజుల్లోనే ప్రభుత్వం రైతుల ఖాతాల్లో సొమ్ము జమచేసినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లాలో 1,407 మంది రైతుల నుంచి రూ.14.26 కోట్ల విలువైన 23,309 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలుచేయగా ఇప్పటికే 7,810 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి 225 మంది రైతులకు రూ. 2.57 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. ఒకవేళ రైతులు గోనె సంచులు హమాలీలు, రవాణా ఏర్పాట్లు చేసుకుంటే అందుకు ప్రభుత్వం నిర్దేశించిన సొమ్మును రైతు ఖాతాలో 21 రోజుల్లో జమ చేయనున్నట్లు వివరించారు. క్వింటాల్‌కు రూ.25 చొప్పున హమాలీ ఛార్జీలను, దూరం ఆధారంగా ధాన్యం రవాణా ఛార్జీలను రైతులకు అదనంగా చెల్లిస్తు న్నట్లు తెలిపారు. అదేవిధంగా 75కిలోల గోనె సంచులకు రూ.6.33 చొప్పున యూజర్ ఛార్జీలను చెల్లిస్తున్నట్లు తెలిపారు. రైతుకు పూర్తి మద్దతు ధర అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన విధానాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలుపై ఎలాంటి సమాచారం కావాలన్నా ఫిర్యాదు చేయాలన్నా జిల్లాస్థాయి కంట్రోల్ రూం నంబరు (8886613611) కు ఫోన్ చేయొచ్చని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ సూచించారు.

కళ్లాల్లో ధాన్యం పరిశీలిస్తున్న ఇన్చార్జి కలెక్టర్ ఎస్. ఇలాక్కియ

3225 టన్నుల ధాన్యం కొనుగోలు

- రైతుల ఖాతాల్లో 4 రోజుల్లో చెల్లింపులు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలంలో ఇప్పటివరకూ 3225 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు మండల వ్యవసాయాధికారి పి పవిత్ర తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో రైతుల నుండి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం అయినట్లు చెప్పారు. ధాన్యం తోలిన రైతులకు నాలుగు రోజుల్లో వారి అకౌంట్‌లలో సొమ్ములు పడుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలుచేస్తున్న ధాన్యం కొనుగోలు విధానం ప్రకారం 21 రోజుల్లో చెల్లింపులు జరగాల్సి ఉండగా నాలుగు రోజుల్లోనే జరగడంతో రైతులు ఈ విధానంను ఆహ్వా నిస్తున్నట్లు ఎవో పవిత్ర చెప్పారు.

ఎడ్లబళ్ల యజమానుల ఆందోళన

- ధాన్యాన్ని తరలించేందుకు అనుమతికి డిమాండ్
- అంగీకరించిన అధికారులు

ప్రజాశక్తి- కరప

ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త విధానానికి తాము రోడ్డున పడ్డామని, రైతు పండించిన ధాన్యాన్ని ఎడ్ల బండ్లపై తరలించేందుకు అనుమతులు ఇచ్చి తమకు న్యాయం చేయాలంటూ మంగళవారం కరప తహశీల్దార్ కార్యాలయం ఎదుట స్థానిక ఎడ్లబండి యజమానులు ఆందోళన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని ప్రవేశపెట్టి పీపీఎస్సీ యాప్ విధానంలో ఎడ్ల బండి అప్లోడ్ కావడం లేదని, ఇతర రవాణా శాఖ ఇచ్చిన నెంబర్ ప్లేట్ ఉన్న వాహనాలు మాత్రమే నమోదు అవుతున్నాయి. దీంతో రైతులు ఎడ్లబండను వినియోగిం చడం సాధ్యం కావడం లేదన్నారు. అదే సమయంలో అక్కడకు చేరిన మండలం రైతు భరోసా కేంద్రాల ప్రత్యేక అధికారి, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి ఎడ్ల బళ్ల యాజ మాన్లతో మాట్లాడుతూ ఈ క్రాఫ్ట్ బుకింగ్ జరిగిన ప్రతి ధాన్యాన్ని రైతు నేరుగా ఎడ్లబండిపై తరలించేందుకు ఒప్పుకుంటే తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. కమిషన్ ఏజెంట్లు రైసు మిల్లులు ద్వారా తరలించే ప్రక్రియ లేకుండా చేసేందుకే ఈ కొత్త నిబంధనలు పెట్టినట్టు తెలిపారు. దీంతో ఎడ్ల బళ్ల యజమానులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.శ్రీని వాసరావు, ఆర్ఐ పేపకాయల మాచర్రావు, ఎడ్లబళ్ల యాజ మానులు శ్రీను, గోవిందు, వెంకటేశ, సూరిబాబు పాల్గొన్నారు.

కరపలో ఆందోళన చేస్తున్న ఎడ్ల బళ్ల యజమానులు

జిల్లా వినియోగదారుల రక్షణ కమిటీ సభ్యుల ఎంపిక

ప్రజాశక్తి - పెద్దాపురం

జిల్లా పరిధిలో వినియోగదారుల రక్షణకు సంబంధించి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పడిన జిల్లా కమిటీలో పెద్దాపురం వినియోగదారుల సంఘ సభ్యులు నియమితులయ్యారు. ఈ కమిటీలో పెద్దాపురం వినియోగదారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి, సభ్యులు ఎం భాస్కర రావు, కే సుధాకర్,టి సత్యనారాయణ, వి శ్యామల లు ఎంపిక య్యారని సూర్యనారాయణ మూర్తి తెలిపారు. తమను ఎంపిక చేసినందుకు వారు జిల్లా కలెక్టర్ కు కతజ్ఞతలు తెలిపారు.

25న కలెక్టరేట్‌లో ఎస్‌సి, ఎస్‌టి గ్రీవెన్స్

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల ఆఖరి శుక్రవారం 25వ తేదీన మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు కలెక్టరేట్‌లో ఎస్‌సి, ఎస్‌టి స్పెషల్ స్పందన గ్రీన్ సెల్ జరుగుతుందని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ ఎస్ ఇలక్కియ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అంశాన్ని అర్జీదారులు, జిల్లా అధికారులు గమనించాలని ఆమె కోరారు.

భూదాన భూములు పేదలకు పంచాలి

- రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండల పరిధిలో భూదాన్ భూముల అవకతవకలపై విచారణ జరిపించి ఆ భూములను అర్హులైన పేదలబ్ధిదారులకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఏపీ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పెద్దాపురం మున్సిపల్ పట్టణ పరిధిలోని దమ్ము పేటలో ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం పుర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ మండల పరిధిలో 278 ఎకరాలు భూదాన భూములు ఉన్నాయన్నారు. పట్టణ పరిధిలోనే 125 ఎకరాలు ఉన్నాయన్నారు. భూస్వాములు,పారిశ్రామికవేత్తలు ఆ భూములకు పేదవారి పేరున పట్టాలు తీసుకుని భూములు మాత్రం వారి కబంధ హస్తాల్లో పెట్టుకున్నారన్నారు. ఈ అవకతవకలపై విచారణ జరిపించి ఆ భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన పేద లబ్ధిదారులకు వాటిని అప్పగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు డి సురేష్, ముసలి బాబు, నారాయణ, వీరబాబు, కడితి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూన్'నిజం'



మరిన్ని అప్పులు తప్పవన్నమాట!!!

అధ్వానంగా శ్మశానం

- ప్రాంగణమంతా తుప్పలు, డొంకలు
- వెలగని వీధిలైట్లు
- బైకులు, సెల్ ఫోన్ల లైట్లతోనే అంత్యక్రియలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక రాయ భూపాలపట్నం రహదారిలోని సీతారాముడు శ్మశానం నిర్వహణ ఆలనా పాలనా మున్సిపాలిటీ విస్మరించిందని ప్రజలు విమర్శిస్తున్నారు. పెద్దాపురం పట్టణంలోనే ఈ స్మశానం ప్రధానమైనది. ఈ స్మశానంలో తుప్పలు, డొంకలు విపరీతంగా పెరిగిపోవడంతో మృతదేహాలను మోసుకు వెళ్లే ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా స్మశానంలో ఏర్పాటు చేసిన వీధిలైట్లలో ఒక్కటి కూడా వెలగటం లేదు. గత 15 రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా మున్సిపల్ అధికారుల్లో చలనం లేదని పలువురు విమర్శిస్తున్నారు. చీకటి పడిన తర్వాత ఈ స్మశానంలో ఖననం కోసం మృతదేహాలను తీసుకుని వెళ్లే ప్రజలు అంధకారంలో అనేక అవస్థలు పడుతున్నారు. మోటార్ బైక్‌లు, సెల్ ఫోన్ల లైట్లు ఆన్ చేస్తూ ఆ వెలుగుల్లో అంత్యక్రియలను పూర్తి చేస్తూ అవస్థలు పడుతున్నారు. ఈ విషయం మున్సిపల్ అధికారులకు తెలియజేసినప్పటికీ ఎవరూ పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు స్పందించి ఈ స్మశానంలో తుప్పలు, డొంకలు తొలగించి వీధిలైట్లన్నీ వెలిగించే ఏర్పాట్లు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

తుప్పలు, డొంకలతో నిండిన స్మశానం ఆవరణ

బైకులు, సెల్ ఫోన్ లైట్లతో అంత్యక్రియలకు ఏర్పాటుచేస్తున్న మృతుల బంధువులు

ఫైర్‌సైడ్ చాట్‌పై మోహన్‌రెడ్డి అవగాహన



జెన్‌టియుకెలో మాట్లాడుతున్న మోహనరెడ్డి .. కాకినాడ ఆదిత్య కళాశాల సదస్సులో మాట్లాడుతున్న కార్యదర్శి సుగుణరెడ్డి

ప్రజాశక్తి - కాకినాడ

జెఎన్‌టియుకె ప్రాంగణంలో మంగళవారం అలూమ్ని ఆడిటోరియంలో ఐఐపి అండ్ టి డైరెక్టరేట్ ఆధ్వర్యంలో 'ఎంటర్ ప్రెన్యూర్షిప్ (ఫైర్ - సైడ్ చాట్)' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా సెయింట్ కంపెనీ ఫౌండర్ చైర్మన్, పద్మశ్రీ డాక్టర్ బివిఆర్. మోహన్ రెడ్డి విద్యార్థులు తమకు ఇష్టమైన రంగాలలో శిక్షణపొంది సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించు కోవాలని, తద్వారా 5 శాతం నుండి 10 శాతం మంది విద్యార్థులు సొంత పరిశ్రమలను స్థాపించేందుకు ముందుకు రావాలన్నారు. సదస్సులో విసి జి.వి.ఆర్. ప్రసాదరాజు, రెక్టార్ కె.వి.రమణ, ఓఎస్డి డి.కోటేశ్వరరావు, ఐఐ ఐపి అండ్ టి డైరెక్టర్ జి.యేసురత్నం, డిఏపి కెవిఎస్.జి. మురళీకృష్ణ, డైరెక్టర్ అడ్మిషన్స్ ఏ.కష్ణమోహన్, యునిజన్ ప్రిన్సిపాల్ ఎం.హెచ్.ఎం. కృష్ణ ప్రసాద్, 350మంది విద్యార్థులు పాల్గొన్నారు. **ఆదిత్యలో** డిగ్రీ కళాశాల "విద్యార్థులతో పద్మశ్రీ డాక్టర్ బి.వి.ఆర్. మోహన్ రెడ్డి ముఖా ముఖి" కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమంలో ఆదిత్య అధినేత డాక్టర్ ఎన్.శేషారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ బిఇవిఎల్ నాయుడు, ఎపి ఐటి ప్రమోషన్స్ జిఎం వి.శ్రీధర్‌రెడ్డి, క్రిఫీ కృష్ణారెడ్డి, కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి, ప్రిన్సిపాల్‌లు కరుణ, బ్యూలా, రమేష్, సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

జీపు, గూడ్స్ వాహనాలకు వేలం

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక రామారావు పేట టౌన్ రైల్వే స్టేషన్ ఎదురుగా కాకినాడ జిల్లా, పశుసంవర్థక శాఖ కార్యాలయంలో ఈ నెల 29వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు పాత మహేంద్ర కంపెనీ 2007 మోడల్, జి జె 06 ఎక్స్ ఎక్స్ 9007 జీపు, గూడ్స్ కారియర్ బహిరంగ వేలంలో విక్రయించనున్నట్లు ఆ శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎస్.సూర్యప్రకాషరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన కొనుగోలుదారులు వేలం నియమ నిబంధనలు, ధరావతు తదితర అంశాల పూర్తి వివరాలకు పని వేళలలో తమ కార్యాయంలో నేరుగా గాని, 0884-2373651 నెంబరుకు ఫోన్ చేసి గాని సంప్రదించవచ్చని తెలిపారు.

నేరాలు ఘోరాలు

అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని బంధనపూడి శివారు మొగలిపాలెంలో జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు, రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల మేరకు తాడి వీరలక్ష్మి తన ఇద్దరు పిల్లలతో మొగలిపాలెంలో తాటాకింట్లో నివశిస్తోంది. పిల్లలు పాఠశాలకు వెళ్లగా వీరలక్ష్మి కూలి పనికి వెళ్లింది. ఈ సమయంలో అగ్నిప్రమాదం సంభవించడంతో ఇల్లుపూర్తిగా దగ్ధమైంది. స్థానికులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చార. అగ్నిమాపక వాహనం వచ్చేసరికే పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో రూ.2లక్షల వరకూ నష్టం వాటిల్లిందని రెవెనూ అధికారులు తెలిపారు. ఘటనా స్థలాన్ని ఆర్ఐ వేగేశ్వరరావు, విఆర్ఒ పివి.సూర్యనారాయణ పరిశీలించారు.

యువకుడు అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం మల్లేపల్లికి చెందిన యువకుడు అల్లం ధర్మ శివతేజ అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేవారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈనెల 12వ తేదీ సాయంత్రం శివతేజ ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి ఫోన్ స్విచ్ఛాఫ్‌లో పెట్టాడు. కుటుంబ సభ్యులు గాలించినా ఆచూకీ తెలియలేదు. దీంతో తల్లిదండ్రులు మంగళవారం పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు గండేపల్లి ఎస్ఐ గణేష్‌కుమార్ కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయలు

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని గొల్లపాలెంలో మంగళవారం రెండు బైకులు ఢీ కొనడంతో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు శీలకు చెందిన దుర్గాప్రసాద్ అతని స్నేహితుడు బైక్‌పై కాకినాడ నుంచి శీల వెళు తుండగా మరో ఇద్దరు బైకుపై పందలపాక నుంచి కాకినాడ వెళుతున్నారు. కాజులూరు సెంటర్ వచ్చేసరికి వీరు ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో దుర్గ ప్రసాద్ తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని 108లో ఆసుపత్రికి తరలించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో సామర్లకోట మండలం వేట్లపాలెం శివారు దోమలపాకలకు చెందిన పప్పుల శ్రీను (40) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సోమవారం రాత్రి కూరగాయలు కొనేందుకు శ్రీను బైకుపై వేట్లపాలెం వెళ్లాడు. కొనుగోలు చేసిన అనంతరం తిరిగి ఇంటికి బయలు దేరాడు. పెదపూడి రోడ్డుకు వెళ్లే ఇనుప వంతెనపైకి వచ్చేసరికి గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో శ్రీను అక్కడికక్కడే మతి చెందాడు. శ్రీను తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సామర్లకోట పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

భర్త రాలేదని మనస్తాపంతో భార్య ఆత్మహత్య

ప్రజాశక్తి-తాళ్లపూడి

అనారోగ్యంతో పుట్టింట్లో ఉన్న తనని చూడడానికి భర్త రాలేదనే మనస్తాపంతో భార్య ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మండలంలోని అన్నదేవరపేటలో చోటు చేసుకుంది. తాళ్లపూడి పోలీసుల తెలిపిన వివరాల మేరకు మండలంలోని అన్నదేవర పేటకు చెందిన కనకదుర్గకు 2011లో వివాహమైంది. ఇటీవల ఆమె అనారోగ్యానికి గురైంది. దీంతో తండ్రి వీర్రాజు ఆమెను పుట్టినిల్లు అన్నదేవరపేటకు తీసుకొచ్చాడు. ఇక్కడే ఆమె చికిత్స పొందుతోంది. అయితే తనను చూసేందుకు భర్త రాకపోవడంతో మనస్తాపానికి గురైంది. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం తల్లిదండ్రులు లేని సమయంలో కనకదుర్గ(30) ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తండ్రి వీర్రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు హెచ్‌సి దాస్ తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి- కరప

యండమూరి గ్రామంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో వ్యక్తి తీవ్రగాయాలయ్యాయి. ఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాల మేరకు యండమూరికి చెందిన సాయిబాబా రోడ్డు పక్కనే ధాన్యం రాశి వద్ద కాపలాదారునిగా ఉన్నాడు. సోమవారం రాత్రి అక్కడే పడుకున్నాడు. సాయిబాబా కాళ్లపై నుంచి లారీ వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. ఉదయం ఏడు గంటల సమయంలో కరపకు చెందిన ఇద్దరు ద్రాక్షారామం గుడికి వెళుతుండగా పెద్ద కొత్తూరు వచ్చేసరికి అదుపుతప్పి ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టారు. తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య

ప్రజాశక్తి - ఏలేశ్వరం

భార్య కాపురానికి రావట్లేదని మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న ఘటన ఏలేశ్వరం శివారు రాజమండ్రి కాలనీలో చోటుచేసుకుంది. ఏలేశ్వరం ఎఎస్ఐ సుబ్బిరెడ్డి తెలిపిన వివరాల మేరకు చినశంకర్లపూడికి చెందిన నక్క దుర్గారావు(26) ఏలేశ్వరానికి చెందిన భవానిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. వారికి ఇద్దరు కుమార్తెలున్నారు. ఏడాదిగా దుర్గారావు కేన్సర్‌తో బాధపడుతున్నాడు. దానికి తోడు క్షయ సోకడంతో డాక్టర్లు సూచన మేరకు ఆరు నెలలుగా భవాని అతనికి దూరంగా ఉంటుంది. దీంతో మనస్తాపానికి గురైన దుర్గారావు మంగళవారం తెల్లవారు జామున అతని ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భవాని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

చెంగల రాయుడుపై పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

టిడిపికి చెందిన మాజీ ఎంఎల్‌సి చెంగల రాయుడపై వైసిపి లీగల్ సెల్ నాయకులు మంగళవారం స్థానిక మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. టిడిపి అధ్యక్షులు చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో చెంగల రాయుడు పోలీస్ వ్యవస్థపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. 'పోలీసు నా కొడుకులు' అంటూ దుర్భాషలాడారని తెలిపారు. తప్పుడు కేసులు పెట్టే విధంగా టిడిపి కార్యకర్తలను ప్రోత్సహించారని పేర్కొన్నారు. అత్యున్నత సంస్థలైన న్యాయస్థానాలను, పోలీసు వ్యవస్థలను కించపరిచే విధంగా మాట్లాడి రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా పార్టీ కేడర్‌ను ప్రోత్సహించారని తెలిపారు. వెంటనే చెంగల రాయుడపై చర్యలు తీసుకోవాలని వైసిపి రాజమహేంద్రవరం పార్లమెంట్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సాధిక్ హుస్సేన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నేడు నీటిపారుదల సలహా మండలి సమావేశం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం బుధవారం ఉదయం 10.40 గంటలకు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరుగుతుందని ఎస్‌ఇ కె.నరసింహమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాలకృష్ణ, జిల్లా మంత్రులు, జడ్‌పి చైర్మన్, ఎంపీలు, ఎంఎల్‌సిలు, ఎంఎల్ఎలు, కలెక్టర్ మాధవీలత, ఇతర జిల్లా స్థాయి అధికారులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో పదకొండు అంశాలపై చర్చ జరుగుతుందన్నారు.

ముగిసిన జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు ముగింపు సందర్భంగా శ్రమ స్వచ్ఛంద సేవా సంస్థ కో-ఆర్డినేటర్ ఈశ్వరి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని కాలేరు, నల్లూరు, కపిలేశ్వరపురం, వాకతిప్ప జడ్‌పి ఉన్నత పాఠశాలల్లో జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు ముగింపు సభలు నిర్వహించారు. అనంతరం శ్రమ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచులు మాట్లాడుతూ శ్రమ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కురుపూడి ఉదయశ్రీ, దాయం కావేరి, హెచ్‌ఎం డివిఎస్.లక్ష్మి, నాయకులు రాంబాబు, శేఖర్ శ్రమ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ శేషగిరిరావురావు పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణానికి చర్యలు

జడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఉమ్మడి జిల్లాల్లో వచ్చే మార్చి, ఏప్రిల్ నాటికి ఆర్ అండ్ బి పరిధిలో రహదారులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని జడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిఎంసి బాలయోగి ఆడిటోరియంలో రెండవ స్థాయీ సంఘం సమావేశం చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, డిప్యూటీ సిఇఒ ఎ.రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏడు స్థాయీ సంఘాల్లోని సభ్యులు హాజరయ్యారు. నాలుగు జిల్లాలకు సంబంధించిన అధికారులు పూర్తిస్థాయిలో హాజరవ్వకపోవడంతో జడ్‌పి చైర్మన్‌తో పాటు సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల లేకుండా స్థాయీ సంఘాల సమావేశాన్ని నిర్వహిస్తే సమస్యలను ఎవరు పరిష్కరిస్తారని సభ్యులు ప్రశ్నించారు. ఏడాదిగా ఐటిడిఎ పరిధిలో సమావేశాలు ఎందుకు నిర్వహించలేదని అధికారులను నిలదీశారు. దీనిపై చైర్మన్ మాట్లాడుతూ సమావేశాలకు అధికారులు గైర్హాజరవ్వడం సబబు కాదన్నారు. ఇకపై అధికారులు రాకపోతే నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనంతరం ఆర్థిక ప్రణాళిక, గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్యం, రహదారి భవనాలు నిర్మాణాలు, వైద్యం, విద్య, శిశు సంక్షేమం, వ్యవసాయం తదితర స్థాయీ సంఘాల్లో ఉన్న ప్రణాళికలపై చర్చలు నిర్వహించారు. నాలుగు జిల్లాల్లో వివిధ శాఖల నుంచి జరగాల్సిన అభివృద్ధి పనులు పూర్తి కావడం లేదన్నారు. ముఖ్యంగా జగనన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. ఇంటి నిర్మాణాలు పూర్తయినా బిల్లుల రావడం లేదని తెలిపారు. విద్యాశాఖ ద్వారా చేపడుతున్న నాడు-నేడు పనులు సకాలంలో పూర్తి చేయాలని, విద్యార్థులకు ఆటంకం లేకుండా చూడాలన్నారు.

నూతన విధానంలో రైతుల నుంచి ధాన్యం సేకరణ జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. దళారుల చేతిలో మోసపోకుండా ప్రతి రైతు నుంచి ధాన్యం సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా టోల్ ఫ్రీ నెంబర్ ఫోన్ చేయాలన్నారు. అనంతరం చైర్మన్ వేణుగోపాలరావు మాట్లాడుతూ స్థాయి సంఘాల సమావేశంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వైద్య రంగం ద్వారా నాలుగు జిల్లాల్లోనూ పూర్తిస్థాయిలో వైద్యం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు, వైస్ చైర్మన్లు అనుబాబు, ఎం.పద్మలత, జడ్‌పిటిసి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్‌పి చైర్మన్ వేణుగోపాలరావు

అగ్నిప్రమాదంలో వృద్ధురాలి సజీవ దహనం

ప్రజాశక్తి - పెదపూడి

జి.మామిడాడలో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో వృద్ధురాలు సజీవదహనమైంది. పెదపూడి ఎస్ఐ పి.వాసు, ఆర్ఐ త్రివేణి తెలిపిన వివరాల మేరకు జి.మామిడాడలో గొల్లపల్లి సత్తెమ్మ ఆమె కుమారుడు వీరవెంకటరమణ, మనవడు విజయ్, మనవరాలు అక్షయలతో కలిసి తాటాకింట్లో జీవిస్తుంది. ఎప్పటిలానే సోమవారం రాత్రి 9 గంటలకు వారందరూ ఇంట్లోనే నిద్రించారు. సత్తెమ్మ గదిలో నిద్రించగా మిగిలన వారు వరండాలో పడుకున్నారు. అర్ధరాత్రి సమయంలో ఒక్కసారిగా ఇంటి నుంచి మంటలు వ్యాపించాయి. వరండాలో నిద్రించిన వారంతా ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. లోపల నుంచి సత్తెమ్మ బయటకు వచ్చే సరికి గ్యాస్ సిలెండర్ పేలడంతో మంటలు మరింతగా వ్యాపించాయి. ఈ మంటల్లో సత్తెమ్మ చిక్కుకుని సజీవదహనమైంది. ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించి ఉంటుందని అధికారులు బావిస్తున్నారు. సుమారు రూ.4లక్షలు. ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అంచనా వేశారు. ఘటనా స్థలాన్ని డిప్యూటీ తహశీల్దార్ రామ్‌కుమార్, విఆర్ఒ లింగం రామ్మోహన్‌రావు సందర్శించారు. బాధితులకు తక్షణ సాయంగా రూ.5వేలు నగదు, బియ్యం అందజేశారు. బాధితుడు వీరవెంకటరమణ పిర్యాదుపై ఎస్ఐ వాసు కేసు నమోదు చేశారు.

అగ్నిప్రమాదానికి గురైన ఇల్లు(ఇన్‌సెట్‌లో సత్తెమ్మ ఫైల్ ఫొటో)

డిస్కస్ త్రోలో భార్గవిలక్ష్మికి గోల్డ్ మెడల్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థిని ఎస్.భార్గవిలక్ష్మికి డిస్కస్ త్రోలో గోల్డ్ మెడల్ దక్కింది. ఆమెను ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవకుమారి అభినందించారు. ఆమె మాట్లాడుతూ క్రీడల్లో యువత ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. పీడీ వై.సుధారాణి మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జట్టు ఎంపికలు కాకినాడ డిఎస్‌సి గ్రౌండ్స్‌లో జరిగాయన్నారు. డిస్కస్ త్రో విభాగంలో 30 మంది పాల్గొనగా తమ కళాశాలకు చెందిన భార్గవలక్ష్మి ప్రథమ స్థానాన్ని సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైందని తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో అథ్లెట్ అసోసియేషన్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.అనురాధసూర్యకుమారి, సభ్యులు చిన్నిబాబు, దివ్య, దేవి పాల్గొన్నారు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినిని కళాశాల పీడీ వై.సుధారాణిని కళాశాల ప్రత్యేక అధికారి, ఆర్‌జెడి డాక్టర్ సిహెచ్.కష్ణ, అధ్యాపకులు అభినందించారు.

ఐవైఎం కాన్ఫరెన్స్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - మండపేట

ఐడియల్ యూత్ మూవ్‌మెంట్ (ఐవిఎం) రాష్ట్ర స్థాయిలో జనవరి నెల 28, 29 తేదీలలో విజయవాడలో నిర్వహించనున్న ఐడియల్ యూత్ కాన్ఫరెన్స్ పోస్టర్‌ను మంగళవారం మండపేటలో ఆవిష్కరించారు. స్థానిక గాంధీనగర్‌లోని అల్ - ఆమీన్ మసీదు వద్ద ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐవైఎం ఆదర్శ సమాజం కోసం యువకులనుతీర్చిదిద్దు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జమాతే అధ్యక్షులు రిజ్వాన్, ఐవైయం పట్టణ అధ్యక్షులు హామీద్, కార్యదర్శి ఒసామా, రెహ్మాన్, అనస్ పాల్గొన్నారు.

18వ డివిజన్‌లో గడగ గడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మంగళవారం 18వ డివిజన్‌లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. మూడున్నరేళ్లలో వైసిపి ప్రభుత్వం అందించిన లబ్ధిని ప్రజలకు వివరించారు. కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న అధికారులు ఆయన వెంట ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు చవ్వాకుల రాంబాబు, నల్లబిల్లి సుజాత, సంగాని నందం, వైసిపి బిసి సెల్ అధ్యక్షులు పేర్ల రజని, మాజీ డిప్యూటీ మేయర్ పసుపులేటి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై అధికారుల కొరడా

600 కేజీల సరుకు స్వాధీనం, రూ.60 వేల జరిమానా

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నిషేధించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ క్యారీబ్యాగ్‌ల వినియోగంపై నగరపాలక సంస్థ కొరడా ఝళిపించింది. కమిషనర్ కె.రమేష్, ఎడిసి నాగనరసింహారావు ఆదేశాల మేరకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ప్రజారోగ్య విభాగం అధికారులు మంగళవారం సంయుక్తంగా కాకినాడ మెయిన్‌రోడ్డు, పెద్దమార్కెట్, గ్లాస్‌హౌస్ ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఎంహెచ్‌ఒ డాక్టర్ పృథ్వీచరణ్ పర్యవేక్షణలో సిబ్బంది ఈ ఆకస్మిక తనిఖీలు చేశారు. 12 దుకాణాల్లో విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 12 దుకాణాల్లో సుమారు 600 కేజీల సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ లభ్యమైంది. ఆయా దుకాణ యజమానులకు సుమారు రూ.60వేలు జరిమానా విధించినట్టు కాలుష్య నియంత్రణ మండలి ఇఇ అశోక్‌కుమార్, ఎంహెచ్‌ఒ తెలిపారు. వారి వెంట శానిటరీ సూపర్‌వైజర్ రాంబాబు, పలువురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

కాజ్‌వే నిర్మాణానికి సిఎస్‌ఆర్ నిధుల మంజూరు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం వికె.రాయపురం - సత్యవరంపేట రహదారిలే ఏలేరు డ్రెయిన్ వద్ద తాత్కాలిక కాజ్‌వే నిర్మాణానికి రూ.6.65 లక్షల సిఎస్‌ఆర్ నిధులను మంజూరు చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్టు సమాచారం. కాజ్‌వే పూర్తిగా శిథిలమవడంతో ప్రస్తుతం కాల్వ వెనుక వున్న వికెరాయపురం, సత్యవరపుపేట తదితర ప్రాంతాల్లో రైతులు ధాన్యం, గడ్డి తరలించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని ఏపీ స్టేట్ హౌసింగు కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు కలెక్టర్ ఉత్తర్వులు మంగళవారం సామర్లకోట ఎంపిడిఒ కార్యాలయానికి చేరినట్టు తెలిసింది.

ఉజ్జీవ మహాసభలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - సామర్లకోట

మండల పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28 ,29, 30, డిసెంబర్ 1న నిర్వహించే 31వ వార్షిక ఉజ్జీవ మహాసభలు క్రిస్మస్ వేడుకను ప్రజలు విజయవంతం చేయాలని మండల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు రెవరెండ్ బి.దానియేలు, కార్యదర్శి రెవరెండ్ డాక్టర్ జె.జయరాజు, కోశాధికారి రెవరెండ్ వి.సామ్యూల్‌రాజు కోరారు. మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ఏడాది ఉజ్జివ మహాసభలకు హైదరాబాద్ ఇమ్మానుయేల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ బి.జెర్మియా, రాజమండ్రికి చెందిన రాక్ చర్చ్ ఆఫ్ ఇండియా, టీవీ వర్తమానికులు డాక్టర్ పి.జాన్‌లాజరస్, రాజమండ్రి బైబిల్ మిషన్ అధ్యక్షులు ఎన్.విజయరాజు హాజరవుతారన్నారు.

రెస్టారెంట్లలో అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం పట్టణంలోని పలు రెస్టారెంట్లలో ఆహార నియంత్రణ అధికారులు మంగళవారం తనిఖీలు చేశారు. పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నాగూర్ మీరా ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. మీరా మాట్లాడుతూ పలు రెస్టారెంట్లలో ఆహార పదార్థాల శాంపిల్స్ సేకరించామన్నారు. వీటిని పరిశీలన కోసం తీసుకెళ్తున్నామన్నారు. సారా వారి వీధిలోని ఒక రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశామన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఎపిఎస్‌ఆర్‌టిసి ప్రయాణికుల సౌకర్యార్థం బుధవారం డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ఏలేశ్వరం డిపో మేనేజర్ బాపిరాజు తెలిపారు. డిపో పరిధిలో ప్రజలు 8500954112 నెంబర్‌కు బుధవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఫోన్ చేసి సమస్యలు సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు.

ఫిర్యాదులపై సకాలంలో స్పందించాలి

ప్రజాశక్తి - కాజులూరు

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిశీలించి సకాలంలో స్పందించాలని గొల్లపాలెం ఎస్ఐ తులసీరామ్ అన్నారు. ఎస్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన్ని సచివాలయ మహిళా పోలీసులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు. గ్రామంలో వచ్చే ఫిర్యాదులపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది బామరాజు, రామలక్ష్మి, భవాని, సాహిత్య, ప్రవీణకుమారి, పైడి లక్ష్మి, గౌసియా, దుర్గాలక్ష్మి, అనసూయ, శ్రీదేవి పాల్గొన్నారు.

టిడిపితోనే ప్రయాణం : వర్మ

ప్రజాశక్తి - పిఠాపురం

టిడిపితోనే తన ప్రయాణం సాగుతుందని ఆ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎంఎల్ఎ వర్మ అన్నారు. మంగళవారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో చంద్రబాబు పిలుపు మేరకు 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం విధివిధానాలపై పిఠాపురం, తుని, ప్రత్తిపాడు నియోజకవర్గాల యూనిట్ క్లస్టర్ ఇన్‌ఛార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు యనమల కృష్ణుడు, వరుపుల రాజా, ఎస్‌విఎస్ఎన్.వర్మ మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేస్తానని వర్మ తెలిపారు.

క్విజ్ పోటీల్లో ఆదిత్య విద్యార్థులకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన తతీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ పైథాన్ వర్క్‌షాప్, హెక్తాన్ ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో 440 మంది పాల్గొన్నారు. ఆదిత్య కంప్యూటర్ సైన్స్ థర్డ్ ఇయర్ విద్యార్థులు దినేష్, సాయి రెడ్డి, రోజీ జట్టు ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. విజేతలకు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి అమూల్యమైన పుస్తకాలు అందించారని తెలిపారు. డీన్ ఎస్.రమాశ్రీ, విభాగాధిపతి వానతి, ప్రొఫెసర్ సుధారాణి విజేతలను అభినందించారు.

ఆదిత్యలో 'అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్'పై వర్క్‌షాప్

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో 'అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్'పై వర్క్ షాప్ నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ తెలిపారు. నాణ్యత కార్యక్రమాలు కొనసాగించడానికి, మెరుగుపరచడానికి ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ కన్సల్టెంట్, ఇంటర్నేషనల్ ఆర్బిట్ రేషన్ కన్సల్టెంట్ ప్రొఫెసర్ మురళీమోహన్ అవగాహన కల్పించారు.

స్పందనకు సిబ్బంది హాజరవ్వాలి

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని 17 గ్రామ సచివాలయాల్లో ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్న స్పందన కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది అందరూ హాజరుకావాలని ఎంపిడిఒ గోవిందు మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. సిబ్బంది గైర్హాజరైతే చర్యలు తప్పవన్నారు.

ముఖ్యమంత్రి జగన్‌కు రుణపడి ఉంటాం

ప్రజాశక్తి- తాళ్లరేవు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మత్స్యకారులంతా రుణపడి ఉంటామని ముమ్మిడివరం నియోజకవర్గ మత్స్యకార నాయకులు తెలిపారు. వైఎస్.జగన్మోహన్‌రెడ్డి నరసాపురం సమావేశానికి ముమ్మిడివరం నియోజకవర్గం నుంచి ఒఎన్‌జిసి రెండో విడత నష్టపరిహారం రూ. 108 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి చేతుల మీదుగా తీసుకునేందుకు తాళ్ళరేవు, కాట్రేనికొన, ముమ్మిడివరం, ఐ.పోలవరం మండలాల నుంచి మత్స్యకార ప్రతినిధులు నరసాపురం తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పాలు ధర్మారావు, అంకాడి ఆంజనేయులు,కాటం సత్తిరాజు, చింతా నాగ మునీంద్ర, మల్లాడి ఆదినారాయణ ఉన్నారు.

కేన్సర్ బాధితునికి లయన్స్ సాయం

తాళ్లరేవు : గొంతు కేన్సర్‌తో బాధపడుతున్న పోలేకుర్రు సంకటరేవుకు చెందిన వడ్లమూడి సూర్యవెంకటేశ్వరరావుకు తాళ్ళరేవు లయన్స్ క్లబ్ సభ్యులు రూ.5వేల ఆర్థికసాయం అందించారు.. తాళ్లరేవు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బిల్లకుర్తి శ్రీనివాసరెడ్డి వైద్య ఖర్చు నిమిత్తం ఈ సాయాన్ని క్లబ్ సభ్యుల సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్.వినోద్, ఎన్.దత్తు, సతీష్‌రాజు, చోడే శ్రీనివాస్, భగవాన్‌గుప్త, పి.పేరయ్యరాజు పాల్గొన్నారు.

200 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

చాగల్లు : చాగల్లు మండలంలోని చిక్కాలపాలెంలో మంగళవారం ఎస్ఇబి అధికారులు విస్తృత దాడులు నిర్వహించారు. 200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. చింతపల్లి కృష్ణను అరెస్టు చేశారు. వివిధ గ్రామాలకు చెందిన నలుగురు పాత నిందితులను నిడదవోలు మండల మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి వారిని బైండోవర్ చేశామని సిఐ సత్యనారాయణ తెలిపారు.

పోటీ పరీక్షలకు శిక్షణ అవసరం

ప్రజాశక్తి -రామచంద్రపురం

పోటీ పరీక్షల్లో రాణించాలంటే శిక్షణ అవసరమని మంత్రి వేణు అన్నారు. నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి ముఖ్యమంత్రి జగన్ ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. రైట్ ఛాయిస్ (ఆర్‌సి) అధినేత ఎం.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షల కోసం రూపొందించిన ఆర్‌సి ఎగ్జామ్ యాప్‌ను మంత్రి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1,200 మంది ఈ యాప్ ద్వారా శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించడం హర్షణీయమన్నారు. లెజండరీ ఫ్యాక్టల్టీ ఆధ్వర్యంలో 2వేలకుపైగా వీడియో పాఠాలతో 4కె టెక్నాలజీతో పోటీ పరీక్షల అభ్యర్థులకు సులభంగా అర్థమయ్యేలా ఈ యాప్‌ను రూపొందించామని రైట్ ఛాయిస్ అధినేత కిరణ్ కుమార్ తెలిపారు. గూగుల్, యాపిల్ ప్లే స్టోర్‌లో ఈ యాప్‌ను ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చుని సూచించారు. దళిత , అట్టడుగు వర్గాల పోటీపరీక్షల అభ్యర్థులకు నామమాత్రపు ఫీజుతో సిలబస్‌ను ఈ యాప్ ద్వారా అంది స్తామని కిరణ్ చెప్పారు. ఈ కార్యకమంలో వైసిపి నాయకులు పి.శ్రీను, సినీనటుడు పుష్ప సురేష్ శర్మ పాల్గొన్నారు.

In the Court of the IInd Additional Junior Civil Judge, Kakinada
O.S. No. 30/2021
Between:
Medapati Jaganmohana Ammi Reddy ...*Plaintiff*
AND
Chanuboyina Venkateswarlu ...*Defendant*
To:
Chanuboyina Venkateswarlu, S/o. Veera Swami, aged 59 years, Employ, C/o. Dulipudi Ganesh Kumar, D.No. 191, Lakshmi Nagar, Gudarigunta, Kakinada.
పై నెంబరు దావాలో ప్రతివాదికి శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనకుండగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 15-12-2022వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(By Court Order)
నల్లమిల్లి వెంకట ప్రసాద్‌రెడ్డి
అడ్వకేట్, జి.మామిడాడ
సెల్: 9490904444

మహారాజశ్రీ కొవ్వూరు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 104/2022, O.S. 14/2022
Between:
State Bank of India, Bazar Branch, Kovvur, Rep. by its Branch Manager ...*Plaintiff*
Vs
శ్రీ లక్ష్మి పవర్ సొల్యూషన్స్, Rep. by its Proprietor: కొచ్చెర్లకోట ఉష, W/o. late సుబ్రహ్మణ్యం, and Two Others ...*Defendants*
D-1: శ్రీమతి కొచ్చెర్ల ఉష, W/o. late సుబ్రహ్మణ్యం డో.నెం. 3-92/1, జడ్.పి.రోడ్డు, ఆరికిరేవుల, కొవ్వూరు మండలం.
D-2: కొచ్చెర్లకోట భువనేష్,
D-3: కొచ్చెర్లకోట షణ్ముఖ
being Minor represented its by Mother, Natural Guardian Smt. Kotcherlakota Usha.
పై నెంబరు గ్రంధములో ప్రతివాదులకు ఎన్నిసార్లు సమన్లు జారీ చేసిననూ ఉద్దేశ్యపూర్వకంగా Avoid చేయుచున్నందున Substitute Service గా అమలుకు శ్రీ కోర్టు వారి ఆర్డర్స్ ప్రకారం **ది. 06-12-2022వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై గ్రంధం మీ పరోక్షమున తీర్మానించబడును.
M.V.S.RAMA RAO
Advocate & Notary
Place: Kovvur Kovvur
Date: 17-11-2022 Cell: 9701707620

జగన్ పాలనలో మత్స్యకారులకు మేలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

సిఎం జగన్ హయాంలో మత్స్యకారులకు మరింత మేలు జరుగుతుందని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుడుపూడి శివన్నారాయణ అన్నారు. పి.మల్ల వరంలో శివన్నారాయణ మనువడు మొదటి జన్మదిన సందర్భంగా ఆయన స్వగృహంలో జరిగిన వేడుకలకు బోసు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ. మత్స్యకార భరోసా కల్పించడంతో పాటు, ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ఒఎన్‌జిసి ద్వారా రూ.108 కోట్ల నష్టపరిహారాన్ని లబ్ధిదారులకు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి సభ్యులు దొమ్మేటి సాగర్, చింతలపాటి శ్రీనివాసరాజు, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, పెట్ల సూర్యనారా యణరాజు, సర్పంచులు పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం

ప్రజాశక్తి- ఆత్రేయపురం

ఒక యువకుడు అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఎస్ఐ సిహెచ్.సుధాకర్ తెలిపారు. ఆత్రేయపురానికి చెందిన రుద్రరాజు శివ సూర్యనారాయణరాజు(27) ఈనెల 16న మద్యం తాగి ఇంటికి వచ్చాడు. దీంతో తల్లి మందలించింది. మనస్తాపానికి గురై ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ దొరక్కపోవడంతో తల్లి సుభద్ర పోలీసులకు ఫిర్యాదు చేసింది.

In the Court of the IInd Additional Junior Civil Judge, Kakinada
I.A. No. 10/2021
O.S. No. 30/2021
Between:
Medapati Jaganmohana Ammi Reddy ...*Petitioner/ Plaintiff*
AND
Chanuboyina Venkateswarlu ...*Respondent/ Defendant*
To:
Chanuboyina Venkateswarlu, S/o. Veeraswami, aged 59 years, Employ, C/o. Dulipudi Ganesh Kumar, D.No. 191, Lakshmi Nagar, Gudarigunta, Kakinada.
పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంటుకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 15-12-2022వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.
(By Court Order)
నల్లమిల్లి వెంకట ప్రసాద్‌రెడ్డి
అడ్వకేట్, జి.మామిడాడ
సెల్: 9490904444

In the Court of the IInd Addl. Senior Civil Judge, Kakinada
O.S. 104/2017
Between:
Koppisetti Ganesh, S/o. Ravindranadh Prasad, Business, D.No. 2-14, Cheediga, E.G.Dist., ...*Plaintiff*
AND
1. Kollu Veera Venkata Satyanarayana (died)
2. Kollu Raju, S/o. late V.V.Satyanarayana, D.No. 3-105, Main Road, N.Kothapalli, Uppalaguptam Mandal, E.G.Dist.,
3. Kollu Veera Venkata Varma, S/o. late V.V.Satyanarayana, D.No. 3-105, Main Road, N.Kothapalli, Uppalaguptam Mandal, E.G.Dist.
4. Kollu Kumar, S/o. late V.V.Satyanarayana, D.No. 3-105, Main Road, N.Kothapalli, Upplaguptam Mandal, E.G.Dist.,
...*Defendants*
పై నెంబరు దావాలో 2వ, 3వ, 4వ ప్రతివాదులైన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనకుండగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 02-12-2022వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
D.NAGABABU, Advocate
Kakinada Kakinada-2
Dt.22-11-22 Cell: 9848422089

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్. నెం. 319/2021
Between:
లంకా గంగాధర్ -వాది
AND
తీగల లక్ష్మి V.సాయి గణేష @ గణేష్ -ప్రతివాది
To:
ప్రతివాది: తీగల లక్ష్మి V.సాయి గణేష @ గణేష్, తండ్రి: సాయిబాబు, హిందూ, వయస్సు 38 సం॥లు, కళ్యాణమండపం వీధి, దేవరపల్లి, దేవరపల్లి మండలం.
పై నెంబరు దావాలో ప్రతివాదికు శ్రీ కోర్టు వారు ద్వారాను మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారాను దావా సంగతులు తెలియజేయు నిమిత్తం ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను సదరు ప్రతివాది బుద్ధిపూర్వకముగా Avoid చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా దావా సంగతులు తెలియజేయడమైనది. మీకు ఒ.ఎస్. నెం. 319/2021 రు దావాలోను ఏవైనా ఆక్షేపణలు వున్న యెడల **ది. 24-11-2022 తేది ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు కావలెను. లేని ఎడల మీకు పరోక్షముగా తీర్మానించడం జరుగునని తెలియజేయడమైనది.
వాయిదా: 24-11-2022
ఆత్కూరి సత్యనారాయణ
వాది తరపు అడ్వకేట్
సెల్: 9849847197
కొవ్వూరు కొవ్వూరు, తూ॥గో॥జిల్లా,
ది.10-11-2022 ఆంధ్రప్రదేశ్